'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, మార్చి 12 : విద్యార్థులు శ్రద్ధతో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింపచేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గంగాధర, మార్చి 12 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ పామేలా సత్పతి సూచించారు. మండలంలోని గట్టుభూత్కూర్‌లో ఇటుక బట్టీల కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌సైట్ పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థులతో వారి మాతృభాషలోనే మాట్లాడి ఉత్సాహపరిచారు. విద్యార్థులకు బ్యాగులు, ట్రాక్ సూట్‌లో అందజేయాలని డీఈవోకు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని ఆరో తరగతి విద్యార్థులకు విద్యా బోధన చేసి, ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఏఎంవో అశోక్ రెడ్డి, ఎంపీడీవో రాము, హెచ్ఎం సత్య ప్రకాశ్, చంద్రకళ పాల్గొన్నారు.



కమాన్ చౌరస్తా : అల్పాహారం పంపిణీ చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

సంశయమనమే వృద్ధులకు శ్రీరామరక్ష

కలెక్టరేట్, మార్చి 12 : వృద్ధాప్యంలో విశ్రాంత ఉద్యోగులు పాటించే సంయమనమే వారికి శ్రీరామరక్షగా మారుతుందని ప్రసిద్ధ కవి, రచయిత, కాలమిస్టు, విశ్రాంత బోధకుడు పాణ్యం దత్త శర్మ అన్నారు. తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఓల్డ్ ఎంప్లాయిమెంట్ కార్యాలయ వీధిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన ఆటుపోట్లు, సుఖ దుఃఖాలను బేరీజు వేసుకుంటూ, తమ కుటుంబ సభ్యులతో పంచుకుంటే మనసు కుదుటపడి ప్రశాంతతను పెంచుతుందన్నారు. పెన్షనర్స్ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల కోసం సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి నెలా ఉచితంగా కంటి వైద్య, బీపీ, షుగర్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా సంఘ భవనంలో నిర్వహిస్తున్న కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘం అధ్యక్షుడు మోసం అంజయ్య మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలు తమ దృష్టికి తేవాలని సూచించారు. సంఘ ప్రతినిధులతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి బూరుగుపల్లి నరేందర్, సహాయ కార్యదర్శి పీ రాంచందర్‌రావు, భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు జీవీ మనోహర్‌కుమార్, బీరయ్య, రాంచంద్రం, వెంకటేశం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సొసైటీ నూతన కార్యాలయం ప్రారంభం

వీణవంక, మార్చి 12: మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని చైర్మన్ మావురపు విజయభాస్కర్‌రెడ్డి పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేయగా, పనులు పూర్తి కావడంతో బుధవారం చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి తోటి పాలకవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, నూతన భవనాన్ని ప్రారంభించారు. రైతుల సౌకర్యార్థం నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం హర్షించతగ్గ విషయమన్నారు. గత 30 ఏళ్లుగా అద్దె భవనాల్లో ఉంటూ చాలా ఇబ్బందులు పడ్డారని, ఈ సందర్భంగా చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, సొసైటీ ఈసీవో ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్లు రాములు, కామిడి కావ్య-శ్రీనివాస్‌రెడ్డి, జీ సమ్మిరెడ్డి, గెల్లు మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మానేర్ ప్రీప్రైమరీ అకాడమిక్ ఎక్స్ పో

కొత్తపల్లి, మార్చి 12 : స్థానిక మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాల్లో బుధవారం ప్రీ ప్రైమరీ అకాడమిక్ ఎక్స్ పో-2025 పేరిట నిర్వహించిన కార్యక్రమం చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ చిన్నారులు తమ మేధస్సుకు పదును పెట్టి అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. రైతుల వేషధారణలో పలువురు చిన్నారులు హాజరుకాగా, ఇస్రో పంపించే స్పేస్ రాకెట్, సేవ్ వాటర్, సేవ్ ట్రీస్, అన్ని రకాల ఫ్రూట్స్, ఆర్మీ సైనికులు, స్పైడర్‌మ్యాన్, రాణి రుద్రమాదేవి, జంక్‌ఫుట్‌కు బైబై లాంటి తదితర ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతకు ముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. చిన్నారి విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు చేశారన్నారు. తల్లిదండ్రులు సైతం రోజుల తరబడి తమ పిల్లల ప్రదర్శనకు తోడుగా నిలువడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని రంగాలపై, అన్ని విషయాలపై అవగాహన కల్పించేందుకే అకాడమిక్ ఎక్స్ పో 2025 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ జీ సరితారెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గంగాధర, మార్చి 12 : కొదరుపాక బుచ్చమ్మ చంద్రహౌళి ట్రస్ట్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో మండలంలోని తాడిజెర్రిలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు వైరాగ్యం రాజలింగం, రీటా బహదూర్‌షాలు గ్రామస్తులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ అనూషరెడ్డి, నాయకులు రామిడి సురేందర్, రామిడి రాజిరెడ్డి, రాజు, విజన్ పరిశీలకుడు అన్వేశ్, సిబ్బంది రాజు, పావని పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో ఎస్ఐ నరేందర్‌రెడ్డి

గంగాధర, మార్చి 12 : ఒకీనోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మండలంలోని గర్శకుర్తిలో చీఫ్ ఎగ్జామినర్ వసంత్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కరాటే ప్రతిభ పోటీలను నిర్వహించారు. స్థానిక సరస్వతి పాఠశాల చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నరేందర్‌రెడ్డి విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్, ప్రిన్సిపాల్ మిట్టపెల్లి మాధవి, కరాటే మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విద్యానగర్, మార్చి 12 : కరీంనగర్ బైపాస్ రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హనుమాన్‌నగర్‌కు చెందిన యాదగిరి రావు మృతిచెందారు. ప్రైవేట్ ఉద్యోగం చేసే యాదరిగి రావు, బుధవారం సాయంత్రం బైక్‌పై వేములవాడ బైపాస్ రోడ్డులో వెళ్తుండగా, పద్మనగర్ వద్ద కారు డ్రైవర్ అతి వేగంగా ఢీకొట్టింది. యాదగిరి రావు అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. యాదగిరి రావు భార్య తిమ్మాపూర్ మండలం పర్లపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నది. ఆమె భర్త మృతిచెందడంతో టీజీపేట కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, కార్యవర్గ సభ్యులు దిగ్భ్రాంతి

వ్యవసాయ యంత్రాలు మంజూరు

కరీంనగర్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : కరీంనగర్ జిల్లాకు వ్యవసాయ పరికరాలు, యంత్రాలు కేటాయించినట్టు డీఏవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఆసక్తి గల రైతులు సంబంధిత మండల వ్యవసాయ అధికారుల వద్ద ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. 94 బ్యాటరీ స్ప్రేయర్లు, 94 పవర్ స్ప్రేయర్లు, 1 డ్రోన్, 55 రోటవేటర్, 9 సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, 63 కల్టివేటర్, 3 బండ్ ఫార్మర్, 2 పవర్ ఫీడర్, 4 బ్రష్ కట్టర్, 3 పవర్ టిల్లర్, 2 ట్రాక్టర్లు, 3 స్ట్రా బేలర్లు ఉన్నాయన్నారు.

విద్యార్థుల గొడవ.. ఓ విద్యార్థిని గాయాలు

తిమ్మాపూర్,మార్చి12: తోటి విద్యార్థినితో గొడవ పడిన పదో తరగతి విద్యార్థిని హాస్టల్ భవనంపై నుంచి దూకడంతో చేయికి తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లికి చెందిన అనన్య బుధవారం సాయంత్రం తోటి విద్యార్థులతో గొడవపడి తోపులాటలో ప్రమాదవశాత్తు కింద పడడంతో చేతికి గాయమైంది. ఉపాధ్యాయులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చేయి విరిగినట్లు వైద్యులు తెలిపారు. గొడవ జరిగిందా? ఇంకేమైనా ఉందా? అనే విషయాలు తెలియాల్సి ఉంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 12 : నగరంలో ఇంటర్‌లింక్ లైన్ పనులు చేపడుతున్నందున గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆదర్శనగర్, మంచిర్యాల చౌరస్తా, వావిలాల రామ్‌రెడ్డి నగర్, బుట్టి రాజారాం కాలనీ, సుభాష్‌నగర్, అంబేద్కర్‌నగర్, కిసాన్‌నగర్, శివాజీనగర్, ఎస్టీ కాలనీ ప్రాంతాలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

జిల్లా రిజిస్ట్రార్ ఆకస్మిక తనిఖీ

తిమ్మాపూర్,మార్చి12: మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం మధ్యాహ్నం కార్యాలయానికి వచ్చిన ఆయన రికార్డులను పరిశీలించారు. తిమ్మాపూర్ సబ్ రిజిస్ట్రార్ పార్థసారథితో సమస్యలపై చర్చించారు. సిబ్బంది శంకర్, మంజూల, బేగ్, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రాయికల్, మార్చి 12: రామాజీపేటలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఈ దాడుల్లో డీటీ వరప్రసాద్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 12 : ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1, గ్రూప్-2, తదితర నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ తుంగ ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తెలంగాణలో ముందుగానే అమలు చేస్తామని, ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి మాదిగలకు మాట ఇచ్చి, మాట తప్పారన్నారు. వర్గీకరణ లేకుండానే గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలను ప్రకటించడం మాదిగలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల ఉద్యమం తీవ్ర రూపం దాల్చకముందే ఉద్యోగ నియామకాలను వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు వేల్పుల రత్నం, కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్, బొడ్డు సమ్మయ్య, కలకోటి సమ్మయ్య, కుమార్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

ఉద్యోగ ఫలితాలను నిలిపేయాలి

శంకరపట్నం, మార్చి 12 : ఎస్సీ వర్గీకరణ చట్టపరమైన ఉత్తర్వులు వచ్చే వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3తో పాటు అన్ని రకాల ఉద్యోగ నియామకాల ఫలితాలను నిలిపేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రామగిరి భూమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కనుకుట్ల శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.

చిగురుమామిడి, మార్చి 12 : మండల ఎమ్మార్పీఎస్ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, గ్రూప్స్ నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని, ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

సైదాపూర్, మార్చి12: మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

నేటి నుంచి ఈకేవైసీ మేళా

హుజూరాబాద్ టౌన్, మార్చి 12 : ఈ నెల 13 నుంచి 31 వరకు పట్టణంలోని అంబుజా గ్యాస్ ఏజెన్సీలో ఈకేవైసీ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఏజెన్సీ యజమాని, తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి పీవీ మదన్ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హుజూరాబాద్, జమ్మికుంట మండలాలు, పట్టణాల పరిధిలోని ఇండెన్ గ్యాస్ వినియోగదారులు తప్పక ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఆధార్, గ్యాస్ పేపర్ జిరాక్సులను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అలాగే, ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్‌లో సైతం ఈకేవైసీ చేసుకునే అవకాశం సంస్థ కల్పించిందని తెలిపారు. ఈకేవైసీ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ పొందేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే, గ్యాస్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఐదేళ్లకు మించి సురక్ష రబ్బరు ట్యూబులు వాడరాదని సూచించారు. కాలం చెల్లిన, నాణ్యత ప్రమాణాలు లేని రబ్బరు ట్యూబులను వాడినపుడు ప్రమాదాలు జరిగితే బీమా వర్తించదని తెలిపారు.

కుక్కల బెడద లేకుండా చూడాలి

చొప్పదండి, మార్చి 12 : వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. వీధి కుక్కలను సంహరించకుండా ప్రభుత్వం అడ్డు పడుతుందని పంచాయతీ మున్సిపల్ అధికారులు చెబుతున్నారని, ప్రభుత్వ నిబంధనల తీరు చూస్తుంటే ప్రజలను కుక్కలతో కరిపించడం ఒక గ్యారెంటీగా తీసుకున్నట్టు ఉందని ఆయన దుయ్యబట్టారు. మండలంలోని రాగంపేట గ్రామంలో బుధవారం దీకొండ లక్ష్మి, లింగమ్మ, సిర్ర రిషిక, దయ్యాల లస్మయ్యను కుక్కలు కరవడంతో బాధితుల కుటుంబ సభ్యులు బాధితులను చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి, అనంతరం కరీంనగర్ దవాఖానకు తరలించారు. వీధి కుక్కలకు జడిసి చిన్నపిల్లలు బడికి వెళ్లడానికి జంకుతున్నారని, ఇంటి ముందు సేద తీరుతున్న వృద్ధులకు, పిల్లలకు వీధి కుక్కలు ప్రమాదకరంగా తయారయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు విజ్ఞప్తి చేశారు.

కుష్టుపై శిక్షణ

విద్యానగర్, మార్చి 12 : కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం శిక్షణ కార్యక్రమాన్ని అన్ని పీహెచ్‌సీల్లో వైద్యాధికారులకు, నోడల్ ఆఫీసర్లకు బుధవారం శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌వో వెంకటరమణ మాట్లాడుతూ, కుష్టు మైక్రో బ్యాక్టిరియా లెప్రే అనే బ్యాక్టీరియాతో చర్మానికి, నరాలకు సోకి మానవ శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. వ్యాధి నిరోధక శక్తిని అంతరించి ఈ లక్షణాలు బహిర్గం కావడానికి 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుందన్నారు. దీనికి పూర్తిగా తగ్గించడానికి చికిత్స ఉందన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు

గంగాధర, మార్చి 12 : నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రోగ్రాంలో భాగంగా టీబీ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు గంగాధర పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేత తెలిపారు. గంగాధర ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ఆధ్వర్యంతో బుధవారం 182 మందికి నిర్ధారణ పరీక్షలు చేయగా, 120 మందికి టీబీ ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు. టీబీ వ్యాధి, నివారణపై వారికి బుధవారం అవగాహన కల్పించి మందులు అందజేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఈహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

రామడుగు, మార్చి12 : గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 33 మంది విద్యార్థులకు బుధవారం స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రతినిధులు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. చదువుపై దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎంఈవో అంబటి వేణుకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్యాడ్లు అందించడం హర్షనీయమన్నారు. బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ రవికిరణ్, శైలజ, మంజుశ్రీ ఉన్నారు.

ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా

గంగాధర, మార్చి 12 : మండలంలోని కురిక్యాల నుంచి కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రోడ్డును 5 ఫీట్ల ఎత్తులో వేస్తుండడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు సమాంతరంగా వచ్చింది. నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డు గూండా వెళ్తుంటారు. దీంతో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు జంకుతున్నారు. అధికారులు స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్లను వేరే చోటుకు మార్చాలని కోరుతున్నారు. దీనిపై ఆచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ రామ్మోహన్‌ను వివరణ కోరగా, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపుపై నెల రోజుల క్రితమే ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు లేఖ రాశానని, స్పందన లేదని తెలిపారు. అధికారుల స్పందించినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లను తరలిస్తామని వివరించారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

వినతి పత్రాలు తీసుకుంటున్న వేణుగోపాలాచారి

మొగ్దుంపూర్‌లో అగ్రికల్చరల్ సర్వీస్ రిలీజ్ చేయాలి

కరీంనగర్ రూరల్, మార్చి 12 : మొగ్దుంపూర్ పరిధిలో అగ్రికల్చరల్ సర్వీస్ వారం రోజుల్లోగా రిలీజ్ చేయాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ వెణుగోపాలాచారి విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో కరీంనగర్ రూరల్ సబ్ డివిజనల్ పరిధిలోని 33/11 కేవీ, సబ్‌స్టేషన్ మొగ్దుంపూర్‌లో ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. కరీంనగర్ రూరల్ సబ్ డివిజనల్ పరిధిలోని తీగలగుట్టపల్లి, బొమ్మకల్, కొత్తపల్లి, ఆసిఫ్‌నగర్, మొగ్దుంపూర్ సెక్షన్‌లోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను విన్నవించారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ మెంబర్ ఫైనాన్స్, సభ్యులు ఆర్ చరణ్‌దాసు, పర్యవేక్షణ ఇంజినీర్ మేక రమేశ్‌బాబు, డివిజనల్ ఇంజినీర్ రాజం తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల కమిటీ ఎన్నిక

చిగురుమామిడి, మార్చి 12 : తెలంగాణ రంగస్థల, సాంస్కృతిక కళాకారుల చిగురుమామిడి గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నిలిగొండ కిషన్, అధ్యక్షుడు చొప్పదండి సుధాకర్, ఉపాధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మల్లం బాలయ్య, ప్రధాన కార్యదర్శి మల్లం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పోలోజు కుమారస్వామి, నిలిగొండ సదానందం, వంగ సదానందం, సంయుక్త కార్యదర్శి చొప్పదండి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి నిలిగొండ వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు మల్లం నరసయ్య, పెనుకుల రాజయ్య, కొమురయ్య, పొగాకుల రమేశ్, చెరుకు రమేశ్, నిలికొండ శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కళాకారుల మండలాధ్యక్షుడు శ్రీ రామోజు రాజకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పరశురాములు తెలిపారు.

19న జిల్లాస్థాయి యువ ఉత్సవ్

కొత్తపల్లి, మార్చి 12 : నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో ఈ నెల 19న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు యువజన అధికారి కే వెంకట్‌రాంబాబు తెలిపారు. ఉత్సవంలో పాల్గొనేందుకు యువతీ యువకులు 15 ఏండ్ల నుంచి 29 లోపు ఉండాలన్నారు. కవిత్వం, పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస పోటీలు, గ్రూపు సాంస్కృతిక పోటీలు, సైన్స్ మేళ (ఇండివిజువల్), (గ్రూప్స్) నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి నగదు ప్రోత్సహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. తిమ్మాపూర్‌లోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తారని, ఆసక్తి గల యువతీయువకులు కళాశాలలో హాజరుకావాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Smt. Kothuri Mamatha, W/o. Devaiah, Age: 37, Occ: Business, R/o. H.No. 2-138/1, Bhupalapatnam (V), Choppadandi (M), Karimnagar (D), open land pertaining to the dismantled House bearing no. 16-27, admeasuring to an extent of 154 Sq.yards or 129.36 Sq.mtrs, situated at Choppadandi Town & Mandal, Karimnagar Dist, Registration District Karimnagar & Sub-District Gangadhara having the following to boundaries:
EAST: 12 Feets wide Road
WEST: Land of Merugu Venkataiah & others
NORTH: House of Pedelli Purushottam
SOUTH: House of Kothuri Devamma
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్, బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టు